# పొగడ్త పాట

బంగారు, జలతారు । రంగయిన పాగ
ముత్యాల పోగులు । ముద్దుటుంగరము
చేతి కంకణబిరుదు । చంద్రహారములు
నిలువుటంగీలును । నీలాపు మణులు
గోమేధికాపుష్య । గొలుసు రత్నములు
మాణిక్యకిరీట । మహితప్రతాప
అయ్యవారికిచాలు । ఐదువరహాలు
చిన్నవాళ్ళకుచాలు । సిరిసెనగపప్ప
పిల్లవాళ్ళకుచాలు । పప్పుబెల్లాలు

మాటాడి తప్పవు । మన్మధాకార
సాటిలేరెవ్వరు । సద్గుణాకార
సరసనీవచనములు । జాజిపూతోట
వరసతో నీమాట । వరహాలమూట
అసమానగుణధీర । అంగజాకార

వసుధలో (ఇంటి పేరు) వారి । వంశవిస్తార
గరిమ (తల్లి పేరు) । గర్భసుకుమార
భళి భళీ । (ఆసామి పేరు) । భాగ్యదేవేంద్ర